www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 4 జులై 2023

విద్య భారం కాకుండా జగనన్న అమ్మఒడి

ప్రజాశక్తి-కొత్తపేట

పేద విద్యార్థుల తల్లిదండ్రులకు చదువు భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న అమ్మఒడి కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికంగా చేయూత అందిస్తుందని ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. వానపల్లిలో జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే దఢ సంకల్పంతో, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. పేద విద్యార్థులకు జగనన్న అమ్మఒడి కార్యక్రమం ద్వారా కొత్తపేట మండలంలో 2023 విద్యా సంవత్సరానికి 6,556 మంది లబ్ధిదారులకు రూ.9 కోట్ల 83 లక్షల 40 వేల లబ్ధి చేకూర్చారని, నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ విద్యాలయాల రూపురేఖలు సమూలంగా మార్పు చేశారన్నారు.

సమస్యలపై సహకార ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

తమ సమస్యలు పరిష్కరించాలని సహకారం సంఘాల ఉద్యోగులు సోమవారం కలెక్టరేట్ వద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘం ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై గత కొంతకాలం దశల వారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి సమస్యలు పరిష్కారం కానందున జెఎసి పిలుపు మేరకు దశలవారీగా ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లోని పిఎసిఎస్‌లలో రైతులు మాత్రమే వాటాదారులుగా ఉండాలి కానీ, 50 శాతం వాటాలను ప్రైవేటు వ్యక్తులకు, కంపెనీలకు ఇస్తూ 1964 చట్టానికి చేసిన సవరణను రద్దు చేయాలన్నారు. జిఒ నెం.36 , 90ల ప్రకారం వేతనాలను అమలు చెయ్యాలని, ది.1-4-2016 నుంచి మోనటరీ బెనిఫిట్స్ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యూటీని గ్రాడ్యూటీ చట్ట ప్రకారం అమలు చేయాలని సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తోట వెంకట రామయ్య అన్నారు. రాష్ట్ర సహకార బ్యాంక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు కలిపి డిస్ట్రిక్ట్ లెవెల్ సపోర్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని, హెచ్‌ఆర్ పాలసీని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు పూర్వం వలే ప్రభుత్వం, బ్యాంకులు, సంఘాలు కలిపి క్యాడర్ ఫండ్ ఏర్పాటు చేయాలని దరిమిలా ఆర్థిక ప్రయో జనాలు చేకూర్చి తరువాత మాత్రమే బదిలీలు చేయ్యాలని బదిలీలను చేసే టప్పుడు గ్రాడ్యూటీ, ఐచ్ఛిక సెలవులు నగదు పాత సంఘంనందు లెక్కించి కొత్త సంఘమునందు జమ చేసి చెల్లించే విధంగా ఏర్పాటు చెయ్యాలని యర్రంశెట్టి రామచంద్రరావు అన్నారు. ప్రస్తుత బదిలీల పక్రియను వెంటనే నిలుపుదల చెయ్యాలని రాష్ట్ర కోశాధికారి పెంకె సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ నూకల బలరామ్, అంగన్‌వాడీ నాయకులు బేబీ గంగారత్నం, వెంకటలక్ష్మి, సహకార సంఘ ఉద్యోగుల డిప్యూటీ జనరల్ సెక్రటరీ కొమ్మూరి వివి.సత్యనారాయణ కార్యవర్గ సభ్యుల ఎ.యస్.ప్రకాష్, కుంపట్ల అయ్యప్ప నాయుడు, ఆకుల సూర్య భాస్కరరావు, బి.లీలాకృష్ణ, యర్రంశెట్టి ఏసురావు, మేడిచర్ల రామలింగేశ్వరరావు, పి.శేషగిరిరావు టి.సోమన్న ఐక్యవేదిక ప్రతినిధులు తిరుమల కుమార్, మట్టపర్తి జయరాం పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా స్పందన, జగనన్న సురక్ష

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన, జగనన్న సురక్ష వంటి కార్యక్రమాలు అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాల్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అర్జీదారుల నుంచి సుమారుగా 236 దరఖాస్తులను కలెక్టర్ హిమాన్షు, జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు స్వీకరించారు. మండల స్థాయిలో సమస్యలు వచ్చిన సందర్భంలో వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత మండల అధికారితో నేరుగా జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార సరళి పట్ల ఎంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, స్పందనకు మెరుగైన ప్రత్యామ్నాయంగా జగనన్నకు చెబుదాం ప్రవేశపెట్టిందని చెప్పారు. ఇటీవల జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకతతో నిర్వహిస్తోందన్నారు. జిల్లాస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు లాగిన్‌కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్క రించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి విచారణ సమయంలో తీసిన ఫోటో మరియు నివేదికలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి మళ్లీ రీఓపెన్ కాకుండా అర్జీదారుడు సంతప్తి చెందే స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలన్నారు. బడ్జెట్ కేటాయింపులు లేని సమస్యలు తప్ప మిగిలిన ఆర్థికేతర అన్ని సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో విశ్వసనీయతను పెంపొందించే దిశగా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. గడువు దాటిన అర్జీలు ఏమాత్రం లేకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రభుత్వం పరిపాలన వికేంద్రీకరణ దిశగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాల సమన్వయ అధికారి పద్మశ్రీ, రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, సిపిఒ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇలు కె.చంటిబాబు సిహెచ్ఎన్‌వి.కృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ బి.రాము, జిల్లా శ్రీ శిశు సంక్షేమ అధికారి జివి.సత్యవాణి, బిసి వెల్ఫేర్ అధికారి టి.వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి ఎ.రాధాకష్ణారావు, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, డిఐపిఆర్ఒ కె.లక్ష్మీనారాయణ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఇళ్ల పట్టాల కోసం పేదల ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

ముమ్మిడివరం నగర పంచాయితీ 20వ వార్డు కంసాలరేవు కొత్తకాలనీలో 22 మంది దళిత మహిళలు పాకలు వేసుకుని 30 ఏళ్లుగా నివసిస్తున్నారని వారికి పట్టాలు ఇవ్వమని మహిళలు చాలాసార్లు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగారు. కానీ పట్టాలు ఇవ్వలేదని ప్రతి నెలా అధికారులు వచ్చి సర్వే చేస్తున్నామని చెప్పి సర్వే చేసి పట్టాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని బాధితులు సోమవారం కలెక్టరేట్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఇళ్లలో ఎవరూ లేని సమయంలో కనీసం ఏ విధమైన నోటీసులు ఇవ్వకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా సచివాలయ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది కలసి జెసిబితో ఇళ్లు కూల్చివేశారన్నారు. మిగిలినవి కూల్చాడానికి ప్రయత్నిస్తుండగా బాధిత మహిళలు అడ్డుకున్నారని, దీంతో వదిలేసి వెళ్ళిపోయారని దళిత బహుజన మహిళా శక్తి నాయకులు కొంకి రాజమణి తెలిపారు. అందులో కొంతమంది ఇంటిపన్ను కడుతున్నారని మరికొంతమంది ఎలక్ట్రిసిటీ బిల్లులు కడుతున్నారని, మరి కొంతమంది పొజిషన్ సర్టిఫికెట్లు ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ లోకల్ వైసిపి నాయకులు కొంతమంది కావాలనే ఇలా చేస్తున్నారని బాధిత మహిళలు చెబుతున్నారు. కావాలనే వీరి ఇళ్లు కూల్చి వారికి ఇష్టమైన వారికి ఇవ్వడానికి వైసిపి నాయకులు డబ్బు తీసుకున్నారని ఈ ఇండ్లస్థలాలు ఇవ్వాల్సిన వారి పేరున పట్టాలు కూడా తయారు చేయించారని బాధిత మహిళలు చెబుతున్నారు. ఈ విషయాన్ని దళిత బహుజన మహిళా శక్తి నిజనిర్ధారణలో వెలుగు చేశాయన్నారు. ఇళ్లు కూల్చినవారిపై చర్యలు తీసుకోవాలని, ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కూల్చివేసిన ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు.

ధర్నా చేస్తున్న మహిళలు

ఇళ్ల తొలగింపు బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం మున్సిపాలిటీ 20వ వార్డులో కంసాలి గరువులో ఇళ్లు తొలగింపునకు గురైన బాధితులను సిపిఎం నాయకులు గుడే దుర్గాప్రసాద్, సకెలే సూర్యనారాయణ పరామర్శించారు. వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు మట్టితో మెరక వేసుకుని పూరి గుడిసెలు కట్టుకుంటే వైసిపి నాయకుల అనుకూలంగా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. వారికి కనీసం ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను కూల్చివేయడానికి ఆదేశాలు ఇచ్చిన నగర పంచాయితీ కమిషనర్ సస్పెండ్ చేయాలన్నారు. అక్కడ నివాసం ఉంటున్న వారందరికీ హౌసింగ్ లోన్ ఇచ్చి ఇల్లు నిర్మించుకునే విధంగా సహకారం చేయాలని డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో పాము బాలయ్య, దొమ్మేటి విశ్వరూపం, కెవిపిఎస్ నాయకులు యు.ప్రసాద్, వెంకటేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న నాయకులు

ఉపాధి కూలీలపై కందిరీగల దాడి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉపాధి పనులు చేస్తున్న కూలీలపై కందిరీగలు దాడి చేయడంతో కూలీలు గాయపడిన సంఘటన ఇది. ఎస్.యానాంలో సోమవారం పంట కాలువలో పూడికతీత పనులు చేస్తుండగా కందిరీగలు చెలరేగి ఉపాధి కూలీలపై దాడి చేసి కుట్టడంతో 15 మంది కూలీలు కందిరీగల కాట్లకు గురయ్యారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ వీరవల్లి సుబ్బారావు గాయపడిన కూలీలను హుటాహుటిన అంబులెన్స్‌లో గ్రామంలోని పిహెచ్‌సి తరలించగా వైద్యులు కూలీలకు చికిత్స అందించారు. గాయపడిన కూలీలను ఆసుపత్రిలో స్థానిక ఎంపిటిసి సభ్యుడు పెట్ట అప్పారావు, పంచాయతీ వార్డు సభ్యుడు బదుగు అబ్బులు, ఉపాధి ఎపిఒ,వి.రాజాబాబు,టిఎ ఎం.దేవీప్రసాద్ పరామర్శించారు.

జాతీయ చెస్ పోటీలకు అక్షయ

ఆలమూరు : జొన్నాడకు చెందిన చిప్పాడ మూర్తి, తులసి దంపతుల కుమార్తె చిన్నారి అక్షయ బాలికల అండర్ 7 విభాగంలో జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు సెప్టెంబర్ 20 నుంచి 25 వరకు పశ్చిమ బెంగాల్లో జరుగనున్న జాతీయస్థాయి పోటీలకు రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనుంది.

ఎంఇఒగా షాలెంరాజు

ఆలమూరు : ఎంఇఒగా పి.షాలెంరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన మండపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ, డిప్యుటేషన్‌పై డిడిఇఒగా పని చేస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంఇఒ డి.మురళి సత్యనారాయణ నిడదవోలు ప్రధానోపాధ్యాయులుగా బదిలీ అయ్యారు.

కాకినాడ వెళ్లి పింఛను అందజేత

మామిడికుదురు : పాశర్లపూడికి చెందిన కొప్పిడి సత్యనారాయణ కాలు విరిగి కాకినాడ ప్రభుతాసుపత్రిలో చికిత్స పొందుతుండగా కందికట్ల మురళి, పొలమూరు మనీష్ ఆసుపత్రికి వెళ్లి వికలాంగ పింఛను అందించారు. వాలంటీర్‌ను పలువురు అభినందించారు.

రోడ్డు పనుల నిర్మాణానికి సర్పంచ్ శంకుస్థాపన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం పేరూరు పంచాయితీ పరిధిలోని కొంకాపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం నిధులతో పాటు 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ దాసరి అరుణ ఆధ్వర్యంలో సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, ఎంపిటిసిలు చొల్లంగి సుబ్బరామ్, శ్రీనివాస్, నాయకులు సూదా గణపతి, ముత్యాల నాగమణి, అప్పారి సూరిబాబు, దాసరి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం భూమిలో మట్టి తరలింపు

ప్రజాశక్తి-కాట్రేనికోన

గ్రామాలలో మట్టి, ఇసుక తరలింపునకు ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా రవాణా చేస్తున్నారని మండల బిజెపి కేంద్ర భరోసా కేంద్రం చైర్మన్ నాతి సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం వైఎస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో లేపుట్టు, చెరువుల తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయం తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. పల్లంకుర్రు పంచాయతీ పరిధిలో దేవస్థానం భూమిలో పంట చేలో మట్టిని అక్రమంగా విక్రయాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధి నిర్వహణలో ఏ సమయంలో ఎవరు ఉంటున్నారో బోర్డులపై సమాచారం ఉంచాలన్నారు. గత సర్వసభ్య సమావేశంలో తీర్మానించిన అంశాలు పరిష్కరించకపోవడంపై అధికారులను నిలదీశారు. ఈ సమావేశంలో తూర్పు డెల్టా ఛైర్మన్ యేడిద చక్రపాణి రావు, ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశి హనుమంతు రావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సంసాని నాగేశ్వర రావు, జెడ్పిటిసి నేల కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం, మండపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలం వెదురుమూడిలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తోట మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కుల, ఆదాయ, వివాహ, జనన, మరణ ధ్రువపత్రాలు, ఆధార్, రేషన్ కార్డులు, భూముల మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ వంటి 11 రకాల సేవలను సచివాలయాల్లోనే ఈ రోజు నుంచి నెల రోజుల పాటు ఉచితంగా అందిస్తామన్నారు. ఈ సురక్ష పథకం దరఖాస్తుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేదన్నారు. అర్హులై ఉండి ఏ ఒక్క లబ్ధి పొందకుండా ఉన్న, ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా దానిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, వైస్ ఎంపిపి గుణ్ణం భాను ప్రసాద్ ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి, తహశీల్దారు కె.సూర్యారావు, పలు శాఖల అధికారులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. మండపేట మండలంలోని ఏడిద సచివాలయంలో వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావుతో కలిసి సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం మాట్లాడారు. అవసరమైన వారికి అన్ని రకాల సర్టిఫికెట్లు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. అర్హులైన వారందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు రాజు, పద్మ, దాస్, పంచాయతీ కార్యదర్శి ఉండమట్ల వీర్రాజు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి శ్రీహరిబాబు, పలివెల సుధాకర్, ఎపి రవిరాజు పాల్గొన్నారు. కేశవరం గ్రామంలోని మొదటి సచివాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పెదపాటి సత్యనారాయణమూర్తి, లబ్దిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పౌర సేవలు సంతృప్తి స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత కలిగి ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిని అధికార యంత్రాంగం గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు టిఆర్.రాజేశ్వరరావు, మండల పరిపాలనాధికారి విఎన్.ప్రసాద్ ఎఎంసి డైరెక్టర్ సొంతం పాపారావు, సుబ్బారావు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో మాట్లాడుతున్న ఎంపిపి తోట

పంట కాలువ పూడికలపై ధర్నా

ప్రజాశక్తి - ఆలమూరు

పంటకాలువల పూడిక తొలగించాలని జనసేన నాయకుడు బండారు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పార్టీ ఆధ్వర్యాన ధర్నార చేశారు. స్పందనలో పంటకాలువల పూడికలపై ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులకి సంబంధించిన పంట కాలువల్లో పూడిక తీతలు సత్వరమే తీయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్కడికక్కడ తూడు, గుర్రపుడెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో నీరు ముందుకు సాగడం లేదన్నారు. నీటితో ఉన్న పంట కాలువలు గుర్రపుడెక్కతో పేరుకుపోయి పచ్చని పార్కులను తలింపచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల డేవిడ్, సంగీత సుభాష్, సూరపరెడ్డి సత్య, గుత్తుల నాగేశ్వరరావు, చేకూరి కష్ణంరాజు, దొంగ సుబ్బారావు, బొక్క ఆదినారాయణ, చింతలపూడి శ్రీనివాస్, పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

మెకానిక్‌ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అమలాపురం, మండపేట

టూ వీలర్స్ మెకానిక్స్ డే సందర్భంగా అమలాపురం గడియారస్తంభం వద్ద మోటార్ సైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సాధనాల సత్తిబాబు అధ్యర్యంలో సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం సత్తిబాబు మాట్లాడుతూ మెకానిక్‌లు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ష్యూరిటీ లేకుండా తక్కువ వడ్డీకి ముద్ర రుణాలు మంజూరు చేయాలని కోరారు. 50 ఏళ్లు నిండిన మెకానిక్‌కు నెలకు రూ.5 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ మేరకు కలెక్టర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేగుల కష్ణ, పట్నాల రమణ, నల్ల శ్రీను, మట్టా భాస్కరవు, పుట్టా రాజేష్ పాల్గొన్నారు. గాట్లిబ్ డైమ్లర్ జయంతి సందర్భంగా తిరుమల శ్రీ దుర్గా మోటార్ సైకిల్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో మండపేటలో మెకానిక్ డే నిర్వహించారు. పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక మయూరీ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవంతి శ్రీను, టేకి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అమలాపురంలో కేక్ కట్ చేస్తున్న మెకానిక్‌లు

బార్ తొలగించాలని ఫిర్యాదు

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెంలో నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన బార్‌ను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్పందన కార్యక్రమంలో అధికారులకు ఆ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. మద్యం పాలసీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం బార్లను కార్పొరేషన్, మున్సిపాలిటీలలో, పర్యాటక కేంద్రాలలో మాత్రమే అనుమతి ఇచ్చిందన్నారు. కడియపులంకలో అనుమతి పొందినట్టు చెబుతున్న బార్‌ను రావులపాలెం గ్రామంలో నిర్వాహకులు ఏర్పాటు చేశారన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా స్థానిక పంచాయతీ అధికారులు అధికార పార్టీనాయకులతో కుమ్మక్కై హైవేకు చేర్చి బస్‌స్టాండు పక్కన ఏర్పాటు చేశారన్నారు. మద్యం దుకాణాలు సైతం జాతీయ రహదారికి 500 మీటర్లు ఆవల ఏర్పాటు చేయాలన్న నిబంధన ఉందన్నారు. జాతీయ రహదారిని అనుకుని ఆర్‌టిసి బస్ కాంప్లెక్స్‌కు సమీపంలో, రెండు ప్రైవేటు హాస్పిటల్స్, బాలికల హాస్టల్స్, చిన్నపిల్లల స్కూలు దగ్గరలో బార్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, జక్కంపూడి వెంకటస్వామి, మాసాబత్తుల ఆనందరావు, కాసా విజయసాగర్, పడాల బుల్లి కొండారెడ్డి ,సాధనాల శ్రీను, శీలం ఆంజనేయులు, రాధాకష్ణ, మసకపల్లి శ్రీను, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు

పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బిజెపికి అనుబంధంగా టిడిపి, వైసిపి, జనసేన

ప్రజాశక్తి - అంబాజీపేట

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు అనుబంధ పార్టీలుగా పని చేస్తున్నాయని పిసిసి రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు జంగా గౌతమ్ విమర్శించారు. మాచవరంలో గ్రామ గ్రామానికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నెల్లి వెంకటరమణ ఆధ్వర్యాన నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు మత విద్వేష రాజకీయాలతో దేశ ప్రజల మధ్య విభేదాలు సష్టిస్తున్నారన్నారు. తొలుత బస్టాండు వద్ద రాజీవ్‌గాంధీ, వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. మహ్మద్ ఆరిఫ్, ములపర్తి మోహనరావు, మాచవరపు శివన్నారా యణ, ఎ.నారాయణమూర్తి, యార్లగడ్డ రవీంద్ర, ముషిణి రామకృష్ణారావు, వడ్డి నాగేశ్వరరావు, వంటెద్దు బాబి, చిట్టూరి చౌదరి, వాకపల్లి రాంబాబు, అప్పన రామకృష్ణ, యడ్ల ఆదినారాయణ, గంటి ప్రవీణ్ కుమార్, లంకా శర్మ, బాలయోగి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

రాజకీయ నాయకులను మాత్రం ఎన్ని కేసులున్నా.. అత్యున్నత పదవుల్లో కూర్చోబెడతాం..!!

ఘనంగా దమ్మచక్ర పరివర్తన దినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం

గౌతమ బుద్ధుని బోధనలతో సమాజంలో శాంతియుత జీవనం సాధ్యమని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. సోమవారం దమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని స్థానిక బుద్ధ విహార్‌లో అధికారులు ప్రజా ప్రతిని ధులు, త్రిరత్న బుద్ధ విహార్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి కలెక్టర్ హిమాన్షు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు బుద్ధ విహార జనరల్ కార్యదర్శి డిబి.లోక్ బుద్ధ విహార్, అధ్యక్షులు నాగాబత్తుల ప్రసాదు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అపూర్వమైన బుద్ధిజం రావడానికి అప్పట్లో పలు ఒత్తిడి, కలహాలు బాధలు తారాస్థాయికి చేరుకోవడమే ప్రధాన కారణమన్నారు. ఆధ్యాత్మికతపై ఆసక్తి కూడా కొత్త శిఖరాలకు చేరుకుందన్నారు. బుద్ధిజానికి దగ్గరగా ఉండి శాంతి యుత జీవనాన్ని గడపాలని సూచించారు. మత విద్వేషాలు, విభేదాలు పరిష్కారం అయ్యే దిశగా బుద్ధిజం ఉపయుక్తమవు తుందన్నారు. గొల్లపల్లి సూర్యా రావు మాట్లాడుతూ బుద్ధిజాన్ని ప్రతి ఒక్కరు ఆచరించి శాంతియుతంగా జీవించాలన్నదే తన అభిమతమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, డిఎస్‌పి అంబికా ప్రసాద్, తహశీల్దారు పి.శ్రీపల్లవి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

ఎంఇఒగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అంబాజీపేట

మండల ఎంఇఒగా కాంగ్రేగుల వెంకటేశ్వరరావు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. అనాతవరం హైస్కూల్ హెచ్ఎంగా పని చేస్తూ ట్రాన్స్‌ఫర్‌పై అంబాజీపేట బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉన్నతమైన విద్యనభ్యసించేందుకు మరింతగా కషి చేస్తానన్నారు. భాద్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావుకు ఉపాధ్యాయులు, ఎంఆర్ సి సిబ్బంది, హైస్కూల్ కమిటీ

నేరాలు ఘోరాలు

తాతను కొట్టిన మనవడు అరెస్ట్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తాతనకు కర్రతో కొట్టిన మనవడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ కె.రామారావు తెలిపిన వివరాల మేరకు ఉండ్రాజవరం రామకృష్ణ కాలనీలో తేటకాల చైతన్యకృష్ణ కుటుంబం ఉంటుంది. తాను పెళ్లి చేసుకునేందుకు ఖర్చుల నిమిత్తం రూ.5లక్షలు ఇవ్వాలని చైతన్యకృష్ణ తన తాత రామారావును అడిగాడు. దీనికి రామారావు నిరాకరించాడు. దీంతో చైతన్యకృష్ణ రామారావుతో గొడవపడి, కర్రతో కొట్టాడు. రామారావు ఫిర్యాదు మేరకు మనవడు చైతన్యకృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుని కోర్టులో హాజరుపర్చగా 14 రోజులు రిమాండ్ విధించారన్నారు. దీంతో నిందితుని తణుకు సబ్ జైలుకు పంపామన్నారు.

పేకాట శిబిరంపై దాడులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని పలు గ్రామాల్లో పేకాట శిబిరాలపై సోమవారం ఎస్ఐ బివై.కిరణ్ దాడులు నిర్వహించారు తాడిపూడిలో సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.8,460 స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి- రాజానగరం

ప్రభుత్వం రూ.2వేల నోట్లు రద్దు చేసింది. వీటిని అడ్డదారుల్లో మార్చుకోవాలని మోసపోయిన ఘటన ఇటీవల చోటు చేసుకుంది. ఈ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. రాజానగరం పోలీస్ స్టేషన్‌లో డిఎస్‌సిపి కె.వెంకటేశ్వరావు, సిఐ పి.కాశీవిశ్వనాధం, ఎస్ఐ సుధాకర్ విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. మండపేటకు చెందిన మాజేటి లక్ష్మీనారాయణ రూ.60 లక్షల విలువ చేసే రూ.2వేల నోట్లను మార్చు కునేందుకు కొంత మందితో ఒప్పందం కుదుర్చు కున్నాడు. రూ.60 లక్షల విలువ చేసే 2వేల నోట్లకు రూ.50లక్షల విలువ చేసే రూ.500 నోట్లు ఇచ్చేలా మాట్లాడుకున్నాడు. ఈ నెల 1న రూ.60 లక్షలు పట్టుకుని కొంతమూరు రావాలని లక్ష్మీనారాయణకు ఫోన్‌లో చెప్పారు. దీంతో లక్ష్మీనారాయణ అతని స్నేహితుడితో కలిసి వచ్చాడు. విశాఖపట్నం గాజువాకకు చెందిన ద్రాక్షారపు విజయ్, పోతుల శంకర్రావు మరో ఇద్దరు కారులో వచ్చి దూరంగా ఉన్నారు. వీరిలో ఒక వ్యక్తి ఫోన్ మాట్లాడుతూ లక్ష్మీ నారాయణ దగ్గరకు వచ్చాడు. ఒక్కసారిగా పోలీస్ సైరన్ వేకుంటూ కారు వచ్చింది. లక్ష్మీనారాయణ వద్ద ఉన్న రూ.60 లక్షలు తీసుకుని వారు వెళ్లిపోయారు. దీనిపై బాధితులు పోలీసులను ఆశ్రయించారు. నిందితులను గుర్తించి వారి నుంచి రూ.42 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.

దాతలు

పాఠశాలకు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇదే పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన నందూరి సుబ్బారావు తన భార్య రాజేశ్వరి జ్ఞాపకార్థం రూ.లక్ష విరాళాన్ని అందించారని హెచ్ఎం వై.ఝాన్సీనాగజ్యోతి తెలిపారు. విద్యార్థులకు కరాటే శిక్షణ ఈ మొత్తాన్ని వినియోగించాలని ఆయన కోరారన్నారు. బాలికల ఆత్మ రక్షణకు కరాటే ఆయుధమనే లక్ష్యంతో దాత సాయం అందించడం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు.



మొక్కనాటుతున్న గంగాధర్

ప్రకృతి పరిరక్షణకు మొక్కలు నాటుదాం

ప్రజాశక్తి - గండేపల్లి

ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదామని గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ క్యాంపస్ మీడియా మేనేజర్, పెదబ్రహ్మదేవం శ్రీశారదా రామకష్ణ సేవా సమితి అధ్యక్షుడు, జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఆయన మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు, పెళ్లి రోజు ఇతర శుభ సందరర్భాల్లో మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రకృతి పరిరక్షణ కోసం తన వంతు కృషిగా మొక్కలు నాటానని తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్‌రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల కన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ మేడపాటి భాస్కరచంద్రారెడ్డి, క్యాషియర్ పెనుమల్లు సత్యనారాయణరెడ్డి, డి.శివప్రసాద్, పి.గంగాధర్, సిబ్బంది ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - కాజులూరు

పాఠశాల సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని ఎంఇఒ-1 వివేకానంద తెలిపారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు సకాలంలో చేరుకోవాలన్నారు. మధ్యాహ్నం భోజనాన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. యూనియన్ నాయకులు గణేష్, రామకృష్ణ, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది ఉమామహేశ్వరి, సిఆర్‌పిలు సత్యనారాయణ, శ్రీనివాస్, చంటిబాబు అభినందనలు తెలిపారు.

రంగులు మార్చే ఊసరవెల్లి విద్యాసాగర్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో పదవులు పొందుతూ రంగులు మార్చే ఊసరవెల్లి సుంకర విద్యాసాగర్ అని టిడిపి మాజీ కార్పొరేటర్లు ఓమ్మి బాలాజీ, తుమ్మల రమేష్ పేర్కొన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. టిడిపి బి.ఫారంతో నెగ్గి నాలుగు సంవత్సరాల మూడు నెలల పాటు కార్పొరేటర్‌గా పదవి పొందిన సుంకర శివప్రసన్నసాగర్‌కు ఇక్కడ జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు, కమీషన్లు ఆ రోజున గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. రాజకీయాలలో హుందాతనం ఉండాలే తప్ప చౌకబారు ఆరోపణలు చేయడం నిజమైన ప్రజానాయకుడి లక్ష్యం కాదన్నారు. టిడిపిలో చేరిన నాటి నుంచి నిత్యం ప్రజల వెంట ఉండి కాకినాడ ప్రతిష్టను, నగర ప్రజల శ్రేయస్సును కోరుకుంటూ ప్రజల మధ్య తిరగాడే ఏకైక నాయకుడు మాజీ ఎంఎల్ఎ వనమడి కొండబాబు మాత్రమేనన్నారు. అటువంటి వ్యక్తిపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, అరదాడి శివ, అంగాడి దుర్గారావు, కామాడి సుబ్బారావు, డొక్కాడి శ్రీను, సంఘాని సూరిబాబు, వెంకటేశులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సత్వర సేవలు

ప్రజాశక్తి - కాజులూరు

జగనన్న సురక్షతో సత్వర సేవలు అందుతాయని మంత్రి చెల్లుబోయిన వేణు అన్నారు. సోమవారం మండలంలోని ఆర్యావటం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను సత్వరం అందిస్తారన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు వనుము వెంకటసుబ్బారావు, ఎంపిపి మాత భారతి, సర్పంచ్ వనుము సూర్యావతి, వైఎస్ ఎంపిపి పెద్దిరెడ్డి వెంకటరమణ తహాశీల్దార్ సత్యనారాయణ సహకార సంఘ అధ్యక్షులు సూర్యనారాయణ మూర్తి వేగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట రూరల్ : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందించవచ్చని ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని జె. కొత్తూరులో సర్పంచ్ నక్కిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ చంటిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు ఆయన ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్తూరి నాగబాబు, రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ ఓమ్మి రఘురాం, కిర్లంపూడి ఎంపిపి తోట రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బారావు పాల్గొన్నారు.

కోటనందూరు: అల్లిపూడిలో సోమవారం వైసిపి మండల కన్వీనర్ చింతకాయల చినబాబు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్లను ప్రజలు పొందవచ్చని, ఎంపిడిఒ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూకాలమ్మ, ఎంపిటిసి సభ్యులు నాగమణి, చిట్టిబాబు, ఇఒపిఆర్‌డి జి.అరుణ్‌కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకినాడరూరల్ : సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను సర్టిఫికెట్ల జారీని వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారులు సద్వినియోగ పరచుకోవాలని ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కొవ్వూరు చీడీగ గ్రామాలలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు నులుకుర్తి రామకృష్ణ, ఎంపిడిఒ, తహాశీల్దార్, ఎంఇఒ ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

ప్లాస్టిక్ సంచులను విస్మరించాలి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని ఆపాలని ధరిత్రి రక్షిత సమితి అధ్యక్షురాలు ఎస్. సురేఖ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పర్యావరణం పై ప్లాస్టిక్ సంచుల ప్రభావం అధికంగా ఉందన్నారు. వన్యప్రాణులు, సముద్ర జీవులకు కూడా హాని కలుగుతుందని అన్నారు. ప్రపంచంలో అనేక దేశాలు, నగరాలు ప్లాస్టిక్ సంచుల నిషేధాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు. ప్లాస్టిక్ సంచుల స్థానే కాన్వాస్, కాగితపు సంచులు లేదా పత్తి తదితర పదార్థాలతో తయారైన సంచులను వినియోగించాలని సురేఖ తెలిపారు. అనంతరం పత్తి సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, న్యాయవాది ఏసుబాబు, గల్ల సుబ్బారావు, మురళి, త్రిమూర్తులు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని అందించి ఆదుకోవాలి

ప్రజాశక్తి - కాజులూరు

సాగునీటిని సకాలంలో అందించి కౌలు రైతులను ఆదుకోవాలని జనసేన పార్టీ రామచంద్రపురం ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ కోరారు. ఈ మేకు తహాశీల్దార్, ఎఒ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు అందించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ గత నెల 1న కాలువలకు నీటిని విడుదల చేసినప్పటికీ నేటికీ పూర్తిస్థాయిలో చేరలేదన్నారు. సాగునీరందక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు ప్రజా నిధులు స్పందించి సకాలంలో సాగునీరు అందిస్తేనే రైతులు ఖరీఫ్ సాగు జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బి.వెంకన్న ఉప్పుమిల్లి ఎంపిటిసి సభ్యులు కొప్పిశెట్టి కష్ణమూర్తి, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురు పౌర్ణమి

ప్రజాశక్తి - యంత్రాంగం

గురు పౌర్ణమిని జిల్లాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. **కాకినాడ రూరల్** రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గురువులు గల్లా సుబ్బారావు మాట్లాడారు. వ్యాసుడి జన్మదినోత్సవాన్ని గురుపూర్ణిమగా జరుపుకుంటామని తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో గురువులు గల్లా సుబ్బారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, త్రినాధ్, ఉంగరాల వెంకటేశ్వరరావు, రాఘవరావు, సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే స్థానిక నాగమల్లి జంక్షన్‌లోని శ్రీసత్య దంత వైద్యశాలలో గురు పూర్ణిమను ఘనంగా నిర్వహించారు. వర్చువోసో అబాకస్ సెంటర్ గణితశాస్త్ర ఉపాధ్యాయులు కర్పగంని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, డాక్టర్ దీప్తీ, భవాని, సుందర్ తదితరులు పాల్గొన్నారు.**గండేపల్లి** మండలం సూరంపాలెం ఆదిత్య ప్రాంగణంలో గురుపౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. విద్యా ప్రాంగణంలో గల సాయిబాబా ఆలయంలో ఆదిత్య విద్యా సంస్థల అధినేతలు డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీ రాజ్యం దంపతులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు సుమన్‌తో పాటూ ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్‌రెడ్డి, శృతి రెడ్డి దంపతులు, కార్యదర్శి ఎన్.కృష్ణదీపక్‌రెడ్డి, డాక్టర్ సుగుణారెడ్డి దంపతులు, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు స్బింది పాల్గొన్నారు.గండేపల్లి బ్రహ్మంగారి ఆలయం వద్ద తర్లాడి సత్యనారాయణ స్వామి మూడో వర్ధంతిని నిర్వమించారు. ఆయన స్మరించుకుంటూ ఇమ్మంది శ్రీనివాస్ దంపతుల సహకారంతో అన్నదానం చేశారు **సామర్లకోట రూరల్** భీమేశ్వర ఆలయంలో, మండలం, పట్టణంలో పలుచోట్ల నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకల్లో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పాల్గొన్నారు.

ఈ-సెట్‌లో ఆధిత్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గండేపల్లి

పి.రమేష్, 8వ ర్యాంకు

చరణ్, 8వ ర్యాంకు

రమ్యశ్రీ, 10వ ర్యాంకు

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ క్యాంపస్‌లో పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన ఆదిత్య విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి ఈ-సెట్‌లో ర్యాంకుల పంట పండించారు. స్టేట్ 5, 6, 8, 8, 10వ ర్యాంకుతో పాటుగా వందలోపు 39 ర్యాంకులను సాధించారు. కె.రామ్‌తేజ సిఎస్ఇలో రాష్ట్ర స్థాయి 5వ ర్యాంక్, ఇసిఇలో డి.మహేశ్వరి 6వ ర్యాంక్, సిఎస్ఇలో పి. రమేష్ 8వ ర్యాంక్, ఇసిఇలో వివిఎల్‌విఎస్.చరణ్ 8వ ర్యాంక్, ఇసిఇలో డి.రమ్యశ్రీ 10వ ర్యాంక్ సాధించారని ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. అలాగే వీటితో పాటు 13, 15, 17, 18, 24, 30, 49, 50 వంటి రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంకులను సాధించారన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎస్‌టివిఎస్.కుమార్ మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుంచి ప్రత్యేక శిక్షణ కారణంగా ఈ ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి విజేతలను అభినందించారు. అధ్యాపక సిబ్బందిని శేషారెడ్డి, డాక్టర్ సతీష్ రెడ్డి అభినందించారు. ఈ సమావేశంలో డీన్ ఎవి.మాధవరావు,వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

6 నుంచి నాటక పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి నాటక పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం కాకినాడలోని క్షత్రియ పరిషత్‌లో నాటక కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి పంపన దయానందబాబు, గౌరవ అధ్యక్షుడు కర్రి భామిరెడ్డి, పరిషత్ అధ్యక్షుడు కర్రి అచ్యుతరామారెడ్డి ఈ వివరాలను వెల్లడించారు.127వ అల్లూరి జయంతి, శత వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీతారామరాజు నాటక కళా పరిషత్ 39వ వార్షికోత్సవ సందర్భంగా 23వ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటక పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో ఉన్న రుగ్మతలను, అసమానతలను రూపుమాపేందుకు నాటకాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో నాటికలకు ఆదరణ ఉన్నా నగరాల్లో మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు. నాటకాలకు ఆదరణ తగ్గడం చాలా బాధగా ఉందన్నారు. అనంతరం నాటక పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. వీటిని జయప్రదం చేయాలని కళాకారులకు విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ప్రగతి కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వంఉత్తమ ఉపాధ్యాయులకు మరింత వైద్య బోధన కోసం శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఎంఇఒ కెహెచ్.నాయక్ తెలిపారు సోమవారం నుంచి ఈనెల 13వరకూ జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండలాలకు సంబంధించి 545 మంది ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఇవ్వనున్నారు. ఎంఇఒ నాయక్, వెంకట్ రెడ్డి ప్రోగ్రాం కోర్సు డైరెక్టర్‌గా ప్రగతి కళాశాల ప్రిన్సిపల్ కె.సత్యనారాయణను నియమించినట్లు వారు తెలిపారు. మొదటిరోజు శిక్షణ తరగతులు విద్యా శాఖ అధికారి డి.సుభద్ర పాల్గొని పలు సూచనలు ఇచ్చారు.

పిడుగుపాటుకు ఇద్దరు మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం, జగ్గంపేట రూరల్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పిడుగు పాట్లకు ఇద్దరు మృతి చెందారు. జగ్గంపేట మండలంలోని కాండ్రేగుల గ్రామంలో పిడుగు పడి వ్యక్తి మతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో కారు మబ్బులు కొమ్ముకొని ఒక్కసారిగా వర్షం కురిసింది. దీంతో పలు ప్రాంతాల్లో పిడుగులు పడ్డాయి. మండలంలోని కాండ్రేగుల గ్రామానికి చెందిన రామిశెట్టి సత్తిబాబు (50) అనే రైతు తన పొలంలో గేదెలను తోలుకొని వెళ్లాడు. పొలంలో ఒక చెట్టు కింద కూర్చున్నాడు. ఈ సమయంలో పిడుగు పడటంతో మృతి చెందాడు. ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన మద్దూరి కిట్టయ్య(60) పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. గోదావరి వశిష్ట లంకలో తన మకాంకు వెళ్లాడు. సాయంత్రం ఈదురు గాలులు మెరుపులతో భారీ వర్షం కురిసింది. దీంతో మకాం వద్ద బయట ఉన్న పశువులను పాకలో తోలుతుండగా పిడుగు పడింది. దీంతో కిట్టయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.

కంప్యూటర్ల అందజేత

తాళ్లరేవు : రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో బైరవపాలెం, గాడి మొగ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలకు సోమవారం కంప్యూటర్లు అందజేశారు. రిలయన్స్ ప్రతినిధి సుబ్రహ్మణ్యం ఆయా పాఠశాలల హెచ్ఎంలకు ఒక్కో పాఠశాలకు 3 కంప్యూటర్ల చొప్పున 23 కంప్యూటర్లను అందించారు.

మహారాజశ్రీ 7వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 601/2020
Between:
Samudrala Venkateswara Rao, S/o. Ramayya, Hindu, aged 72 years, Business, R/o. D.No. 5-50, Main Road, Near Cheruvugattu, Ramalayam, Rajanagaram, E.G.Dist., Andhra Pradesh ...*Plaintiff*
AND
Krovvidi Khader Valli Saheb, S/o. Meera Mohiddin Basha, Teacher, aged 59 years, R.C.M. Aided High School, Alcot Gardens, Rajahmundry, East Godavari Dist., ...*Defendant*
పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 28-7-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.వి.కె.రమేష్
రాజమండ్రి 02-7-23 డి.వాణి రమేష్ అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 881/2022
Between:
State Bank of India, R.A.S.M.E.C.C.C & S.A.R.C., Danavaipeta, Rajahmundry, Rep. by its Manager, S.A.R.C. Wing ...*Plaintiff*
AND
Ajay Kumar Ketha, S/o. Krishna, D.No. 72-28-19, Workers Colony, Lalacheruvu, Rajahmundry, East Godavari District. ...*Defendant*
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 13-7-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.సుజాత, అడ్వకేట్
రాజమండ్రి 03-7-2023 ప్రకాష్‌నగర్, రాజమండ్రి సెల్:8317648715

యానాం వార్తలు

కవితల పోటీలో దాట్లకు బహుమతి

అమెరికాకు చెందిన నాటా సాహిత్య వేదిక ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రపంచ స్థాయి కవితల పోటీలో ప్రసిద్ధ కవి, కథకుడు దాట్ల దేవదానం రాజు రచించిన 'నది చెప్పిన పాఠం' అనే కవిత బహుమతికి ఎంపికైంది. పోటీ పరిశీలనకు వచ్చిన వేలాది కవితల్లో అయిదు ఉత్తమ కవితలకు ఒక్కో కవితకు వంద డాలర్ల చొప్పున నగదు అందిస్తారని నాటా అధ్యక్షుడు డాక్టర్ శ్రీధరరెడ్డి కొర్సపాటి తెలియజేశారు. దేవదానం రాజును పలువురు సాహితీవేత్తలు అభినందించారు.

క్యారమ్స్ ఎంపైర్లుగా రామకృష్ణ, కృష్ణమోహన్ ఎంపిక

పుదుచ్చేరి వ్యాప్తంగా జరగబోయే క్యారమ్స్ టోర్న మెంట్‌లకు సంబంధించి యానాం వ్యాయామ ఉపాధ్యాయులు చింతం రామకృష్ణ, ఇందు గుల వెంకట కృష్ణమోహన్ ఎంపైర్లుగా ఎన్నికయ్యారు. పుదుచ్చేరి ఐ మెచ్యూర్ క్యారమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్‌లో నిర్వహించిన క్యారమ్స్ ఎంపైర్ పరీక్షల్లో వీరు ఉత్తీర్ణత సాధించారు. అసోసియేషన్ సభ్యులు ఎంపైర్‌కు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా యానాం వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఇరువురిని అభినందించారు.

విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు బాటలు

విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు బాటలు వేయాలని ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి, స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ పి.వేలాయుధం ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సర ప్రారంభోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. మంచి పుస్తకాలు కూడా చదవాలని సూచించారు. ప్రిన్సిపల్ పి.వేలాయుధం చదువు ఆయుధం లాంటిదన్నారు. చదువు విషయంలో అశ్రద్ధ తగదన్నారు.పాలిటెక్నిక్ చదివిన ఎంతో మంది విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. పుదుచ్చేరి రీజియన్‌లోని ఇతర కళాశాలల కంటే తమ కళాశాల మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. కళాశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయన్నారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సభలో అధ్యాపకులు రాజు, అమీరా బేగం, మట్టపర్తి మణికంఠ, జ్ఞాని వీరేంద్రనాథ్, ఎన్ఎస్ఎస్.అధికారి జయవీరన్, సూపరింటెండెంట్ సాధనాలబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థికి బహుమతి అందిస్తున్న భాస్కరరెడ్డి

పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలి

పెద్దాపురం : రెండు దశాబ్దాలుగా పేదలు సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పట్టాలివ్వాలని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ జె.సీతారామారావుకు వినతిపత్రం అందించారు. మడికి సత్యం, కుంచె అంజిబాబులు మాటాడుతూ జగంపేట మండలం గుర్రంపాలెం పరిధిలో 10.9 ఎకరాల సీలింగ్ భూములను ఎస్‌సి, బిసిలు సాగు చేసుకుంటున్నాయన్నారు. పెత్తందారులు వీటిని స్వాహా చేసేందుకు చూస్తున్నారన్నారు. దీనిపై ఆర్‌డిఒ స్పందించారు. విచారణ జరిపి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేదులూరి లక్ష్మి, నారాయణమూర్తి, జి.వెంకటరమణ, వి.ఏసురత్నం, చిన్ని, పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - కాకినాడ

స్పందన అర్జీలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా స్థాయి జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియా, డిఆర్‌ఒ కె.శ్రీధర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి జడ్‌పి సిఇఒ ఎ.రమణారెడ్డి, బిసి కార్పొరేషన్ ఈడీ ఎస్‌విఎస్.సుబ్బలక్ష్మి, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణితలతో కలిసి హాజరయ్యారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆయా శాఖల అధికారులను కలెక్టరు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-384 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టరు కృతికాశుక్లా మాట్లాడారు. జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అయ్యే విధంగా కషి చేయాలన్నారు. ఒకే అంశంపై అర్జీలు పునరావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే

ఇండియన్ క్రిస్టియన్ డేను సోమవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిర్యాలీలు నిర్వహించారు. పేదలకు దుస్తులు, రోగులకు రొట్టెలు, పండ్లు పంచారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడలోని డి కన్వెన్షన్ హాల్లో వైసిపి మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఇండియన్ క్రిస్టియన్ డే సెలబ్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ వంగా గీత, ఎంఎల్ఎకు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న క్రైస్తవుల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకొచ్చిందని, ఇప్పటి వరకూ రూ.250 కోట్ల మేర ఖర్చు చేసిందన్నారు. మణిపూర్ ఘటనలను వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కాకినాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, వైసిపి నగర అధ్యక్షులు సుంకర శివప్రసన్న, ఎపిపిఎస్‌సి మెంబర్ ఎన్.సోనీవుడ్ తదితరులు పాల్గొన్నారు.**సామర్లకోటలో** ఎఐసిసి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐసిసి అధ్యక్షులు రెవరెండ్ వి.జాన్ మాట్లాడుతూ యేసుక్రీస్తు శిష్యుల్లో ఒకరైన 'తోమ' భారతదేశానికి వచ్చి సువార్తను ప్రకటించి మతి చెందిన రోజైన జూలై 3వ తేదీని 'ఇండియన్ క్రిస్టియన్ డే' జరుపుకుంటున్నామన్నారు. అనంతరం పట్టణంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లను అందించారు. సిహెచ్‌సిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. **పెద్దాపురం** శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రేమ, సేవ, వేడుక క్రిస్టియన్స్ సామాజిక విధానమన్నారు. అనంతరం క్లాప్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్థానిక దర్గా సెంటర్‌లోని 'మన ఇల్లు' వృద్ధాశ్రమంలో 30 మంది వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లంక పురుషోత్తందాస్, సిబిఐ సుకుమార్, ఎం.సుధాకర్, టి.కృపావరం, కె.రాజారావు, డాక్టర్ వైఆర్.మున్నా పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో భారతీయ క్రైస్తవ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ సువర్ణ రాజు మాట్లాడారు. ఏసు సందేశాన్ని దేశానికి తీసుకొచ్చిన సెయింట్ థామస్ జయంతినిభారతీయ క్రైస్తవ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, అల్లం కుమార్ రాజా, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 385/2023
Between:
UCO Bank, rep. by its Branch Manager, Rajamahendravaram Branch, Rajamahendravaram ...*Plaintiff*
AND
D-1: Jonnalagadda Gangaraju, S/o. Ganniyya, Hindu, R./o. Inugantivari peta, Muggalla, Seethanagaram Mandal, E.G.Dist.,
D-2: Geddam Satyavathi, Hindu, R/o. Inugantivaripeta, Muggalla, Seethanagaram Mandal, E.G.Dist., ...*Defendants*
పై నంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 12-7-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.వి.కె.రమేష్
రాజమండ్రి 02-7-2023 డి.వాణి రమేష్ అడ్వకేట్స్, రాజమండ్రి

పాస్‌పోర్టు పోయినది
ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం పట్టణం, డో.నెం. 16-116, కాపురస్తురాలు షేక్ రజియ, భర్త: తనీషా వల్లి అను నాయొక్క పాస్‌పోర్టు నెం. L8916533, ది.23-05-2023వ తేదీన నాయొక్క స్వగ్రామం ఏలేశ్వరం నుండి సామర్లకోట ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తుండగా మార్గ మధ్యలో నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.
షేక్ రజియ
భర్త: తనీషా వల్లి, ఏలేశ్వరం.
సెల్: 70132 02392

లింకు డాక్యుమెంట్ పడిపోయినది
నాకు ఆలమూరు రోడ్డులోని స్థలానికి సంబంధించిన ది. 16-04-2012 తేదీ గల దస్తావేజు నెం. 1107/2012 (S.R.O., మండపేట) లింకు డాక్యుమెంటును తీసుకుని ది. 30-06-2023న మండపేట నుండి రాజమండ్రి వెళ్తుండగా మార్గ మధ్యలో ఇప్పనపాడు గ్రామంలో పడిపోయినవి. దొరికిన వారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
నా అడ్రస్:
చందకన్న అరుణ, W/o. నవీన్
డో.నెం. 34-3-14, గాంధీనగర్, మండపేట, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రదేశ్, సెల్: 9177194000, 9866836276

పబ్లిక్ నోటీసు
ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.., నా క్లయింటు కాకినాడ జిల్లా, కరప మండలం, నడకుదురు గ్రామం కాపురస్తులు **కానుమోను కాటంరాజు గారి కుమారుడు కానుమోను బుజ్జిబాబు,** వయస్సు 38 సం॥లు నాకు ఇచ్చిన సంజాయిషిపై తెలియజేయునది. నా క్లయింటు బుజ్జిబాబు ది.11-12-2018న కరప మండలం, నడకుదురు గ్రామ కాపురస్తులు **(లేటు) చొక్కాకుల అప్పారావు గారి భార్య చొక్కాకుల లక్ష్మి,** వయస్సు 36 సం॥లు గారి వలన స్వాధీన క్రియ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ **దస్తావేజు నెం. 20/2019**గా క్రియం పొందియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్థి నా క్లయింటు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవిస్తున్నారు. షెడ్యూలు ఆస్థిని సంబంధించిన లింకు డాక్యుమెంటు **నెం.8490/2013, తేదీ 29-10-2013 క్రియ దస్తావేజు ది.20-06-2023వ** తేదీన నడకుదురు మెయిన్ రోడ్‌లో జిరాక్సు తీసుకొనుటకు జిరాక్సు షాపుకు వెళ్ళగా ఒరిజినల్ దస్తావేజు ఉన్న చేతి సంచి పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు అందించగలరని తెలియజేయడమైనది. సదరు దస్తావేజుతో ఎటువంటి లావాదేవీలు చేసినా అవి ఏమాత్రము చెల్లనేరవు. అటువంటి వారిపై తగు చర్యలు తీసుకొనబడును.
షెడ్యూలు ఆస్థి: కాకినాడ జిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రారు పరిధిలోగల నడకుదురు గ్రామ పంచాయితీ పరిధి, జిరాయితీ పల్లం సర్వే నెం. 70/11 దాఖలా య.5-17ట్లు భూమిని ఇండ్ల స్థలములు గా విభజించి డి.టి.సి.పి. లే-అవుట్, ప్లాటు నెం.20 తాలూకు 253-55 చ॥గ॥ల స్థలంలో దక్షిణం వైపు 149-33 చ॥గ॥ల నివేశన ఖాళీ స్థలానికి కొలతలు హద్దులు: *తూర్పు:* 33 అ॥లు వెడల్పు గల రోడ్డు. *పడమర:* ప్లాటు నెం.33. *ఉత్తరం:* ఈ ప్లాటులో మిగతా స్థలం. *దక్షిణం:* ఇతరుల తాలూకు భూమి. సదరు హద్దులు, కొలతల అన్ని మధ్యస్థ స్థలం 149-33 చ॥గ॥ల సర్వం సహా.
టి.పృధ్విరాజు
అడ్వకేట్, డో.నెం.24-6-7, కలెక్టరు ఆఫీలు ఎదురుగా, గడ్డం వారి వీధి, కాకినాడ. సెల్: 96188 72222